# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 10.07.2025 | 24 క్యారెట్లు 9,818.00 | కిలో వెండి 1,20,000 | 31 °C | సంపుటి:3 | సంచిక:192

www.vishalabharati.com


## ఊపందుకున్న వరి నాట్లు

వర్షాకాలం మొదలైన నుండి వర్షాలు ఆశించిన మేరకు కురువకపోవడంతో జూన్ నెలలో బోర్ల వద్ద రైతులు వరి నాట్లు వేశారు. గత నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతులు వరినాట్లను వేస్తున్నారు. దీంతో కూలీల కొరత ఏర్పడింది. నాటు తొందరగా అయిపోవాలనే ఉద్దేశంతో గ్రామాలలోని కొందరు బీహార్, యుపి, పక్క జిల్లా అయినా కండెల, రజురా, లోకేశ్వరం లకు చెందిన కూలీలను పిలిపించి నాట్లు వేస్తున్నారు. కూలీలకు ఒక ఎకరానికి రూ.5 300 చొప్పున తీసుకుంటున్నారు, ఉదయం 8 గంటలకు దిగి సాయంత్రం వరకు మూడు నాలుగు ఎకరాలు పూర్తి చేస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో పలుచోట్ల వరి నాట్లు ముమ్మురంగ సాగుతున్నాయి. అయితే కూలీల కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకప్పుడు గ్రామాలలో నీ మహిళలు సందడిగా నాట్లు ,కోతలు వంటి వ్యవసాయ పనుల్లో చురుగ్గా పాల్గొనేవారు. కానీ ఇప్పుడు ఏ గ్రామాల్లో చూసిన ఈ దృశ్యం కనిపించడం లేదు. ఈ నెలాఖరు వరకు దాదాపుగా వరి నాట్లు పూర్తయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారుల అంచనా. వరి పంటను రైతులు ఎక్కువగా పండించడానికి మొగ్గు చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడంతో సాగు విస్తీర్ణం పెరిగినట్లు తెలుస్తుంది. - ఆర్మూర్, విశాలభారతి







### కేసీఆర్‌ను వెయ్యి కొరడాలతో

# కొట్టాలి

# సీఎం రేవంత్

## నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాభవన్‌లో ప్రజెటేషన్

- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామన్న సీఎం
- తేదీ నిర్ణయించాలని కేసీఆర్‌కి సూచన
- వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారు
- అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్
- ఇబ్బంది లేకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చ పెడదాము
- రాయలసీమను రత్నాల సీమగా చేస్తామని కేసీఆర్ చెప్పారు

2లో

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఆరోపించారు. కేంద్రం ముందు నివేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను ఉంచామని, వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారని గుర్తు చేశారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించానని, ప్రతిపక్ష నేతకు అసెంబ్లీకి రావాలని సూచించానని సవాల్ చేయలేదని వివరించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజెటేషన్‌కు హాజరై మాట్లాడారు. ఇచ్చారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో



# 8 మంది కాలి బూడిదయ్యారు

- సిగాచి పరిశ్రమ ఘటనలో 44 మంది మృతదేహాలు లభ్యం
- ఇప్పటి వరకు కనిపించని మరో ఎనిమిది మంది ఆచూకీ
- అంత్యక్రియలకు ఏర్పాటు చేసుకోవాలని సూచించిన అధికారులు
- గాయపడిన వారికి రూ.10 లక్షల సాయం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమ ఘటనలో ఎనిమిది మంది ఆచూకీ ఇప్పటి వరకూ దొరకలేదు. అయితే ఆచూకీ లభించిన ఆ ఎనిమిది మంది కాలి బూడిదయ్యుంటారని అధికారులు ఓ అభిప్రాయానికి వచ్చారు. రాహుల్, వెంకటేశ్, శివాజీ, విజయ్, జస్టిన్, అఖిలేష్, ఇర్ఫాన్, రవి ప్రమాద సమయంలోనే కాలి బూడిదయ్యుంటారని చెబుతున్నారు. ఇప్పటికే కనిపించని ఎనిమిది మంది మృతదేహాల కోసం వందశాంపిల్స్ సేకరించినా డీఎన్ఏ మ్యాచ్ కాలేదని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యులు వారి అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని

మిగతా 2 లో



# కవిత బ్రహ్మాస్త్రం

- ఎమ్మెల్సీ కవిత వ్యూహాలకు ప్రధాన పార్టీలు ఉక్కిరి బిక్కిరి
- అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను టార్గెట్
- ఈ నెల 17న కవిత రైల్ రోకో కు పిలుపు
- బీఆర్ఎస్ నుంచి మద్దతు కోరారు
- ఢిల్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల పైన గళం విప్పారు
- పెంచిన రిజర్వేషన్ల అమలు చేయాలి
- తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

2లో



# కల్తీ కల్లు కల్లోలం.. 6 మంది మృతి?

- హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం సృష్టించింది
- ఈ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకి చేరినట్లు తెలుస్తోంది
- ముగ్గురు మాత్రమే మరణించినట్లు అధికారికంగా వెల్లడించారు
- 15 మంది ఆదివారం ఉదయం కల్లు తాగారు
- సోమవారం ఉదయం నుంచి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం సృష్టించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకి చేరినట్లు తెలుస్తోంది. తాజాగా కల్తీ కల్లు సేవించి వాంతులు, విరోచనాలతో కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆసుపత్రికి వచ్చే లోపే మౌనిక(25) అనే యువతి మృతి చెందింది. కానీ ముగ్గురు మాత్రమే మరణించినట్లు అధికారికంగా వెల్లడించారు. సీతారం, స్వరూప, మౌనిక మృతి చెందినట్లు అధికారులు చెబుతున్నారు. నారాయణమ్మ, బొజ్జయ్య అనే ఇద్దరు కూడా కల్తీ కల్లు తాగడం వల్లే చనిపోయినట్లు తెలుస్తోంది. కానీ.. వీళ్లు

మిగతా 2 లో

### భారత్ బంద్.. సింగరేణికి

# రూ.76 కోట్ల నష్టం

## కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు బంద్

- విధులను బహిష్కరించిన సింగరేణి సంస్థ ఉద్యోగులు
- దేశవ్యాప్తంగా పలు చోట్ల ప్రజా రవాణాకు ఇబ్బందులు
- కేకే-5 గని దగ్గర ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ
- హైదరాబాద్ నగరంలోనూ బంద్ ప్రభావం
- పలు రాష్ట్రాల్లో ప్రజా రవాణా స్తంభించింది

2 లో

కేంద్రం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె చేస్తున్నారు. కర్షక, కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్‌కు తెలంగాణలోని సింగరేణి కార్మికులు మద్దతు తెలిపాయి. బెల్లంపల్లి, మందమర్రిలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో గనుల్లో పనులు నిలిచిపోయాయి. కేకే-5 గని దగ్గర ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమ్మె వల్ల సంస్థకు ఒక్క రోజే రూ.76 కోట్ల నష్టం వచ్చింది. కార్మికులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించారు. దీంతో గనులన్నీ వెలవెలబోయాయి. అటు, హైదరాబాద్ నగరంలోనూ బంద్ ప్రభావం అంతంతమాత్రంగానే ఉంది. - విశాలభారతి, స్టేట్ బ్యూరో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
10.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**తొర్రూరు, విశాలభారతి:**
అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతూ వృద్ధుడు మృతిచెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం నియోజకవర్గంలోని కొడకండ్ల మండలానికి చెందిన పొన్నం పాండురంగ (75) కడుపు నొప్పితో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సుప్రీత హాస్పిటల్ కు తీసుకురాగ వైద్యులు ఆస్పత్రిలో ఇంజక్షన్లు ఇచ్చి స్కానింగ్ తీసుకురమ్మని పంపించగా అక్కడికి వెళ్ళేసరికే మృతి చెందాడని తిరిగి మృతుడు పాండురంగ ను హాస్పిటల్ వద్దకు తీసుకువచ్చి బయట పడుకోబెట్టి ఆందోళనకు దిగారు. మృతికి పూర్తిగా కారణాలు తెలియాల్సి ఉంది.సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో ఆస్పత్రికి చేరుకొని మృతికి కారణాలను తెలుసుకుంటున్నారు.బాధితులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. మృతుడు పాండురంగకు ఇద్దరు కొడుకులు భార్య ఉన్నారు.

# కేసీఆర్‌ను వెయ్యి కొరడాలతో కొట్టాలి: సీఎం రేవంత్

**కేసీఆర్ తేదీ నిర్ణయిస్తే చాలు...**
కృష్ణా జలాలపై కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చ పెడదామని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. తాను కూడా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. కేసీఆర్ తన కంటే చాలా సీనియర్ అని, ఆయన వద్దకు వెళ్లేందుకు తనకెలాంటి భేషజాలు లేవన్నారు. తాను కూడా రావాలని కేసీఆర్ కోరుకుంటే తప్పకుండా వెళ్తానని ప్రకటించారు. ఫామ్‌హౌస్ భేటీకి కేసీఆర్ తేదీ నిర్ణయించి చెప్పాలని రేవంత్ వివరించారు. తాను కేటీఆర్ అడిగినట్లుగా ప్లబ్బులు, క్లబ్బులకు రానని, వాటికి మొదట్నుంచీ దూరమని రేవంత్ తెలిపారు. బేసిన్లు లేవని భేషజాలు లేవని కేసీఆర్ గతంలో చెప్పారని, గోదావరిలో 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారని, గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చని చెప్పారని, రాయలసీమను రత్నాల సీమగా చేస్తామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారని, కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టమని విమర్శించారు. ఇద్దరి మధ్యే అనుబంధం పెంచుకుంటే తమకేం అభ్యంతరం లేదని, తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని వెల్లడించారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించే వాళ్లమని, ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉందని, మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేదని అన్నారు.

సభానాయకుడిగా నేను హామీ ఇస్తున్నాను. ఎలాంటి గందరగోళం లేకుండా సభ నిర్వహిస్తాం. ప్రశాంత వాతావరణంలో అర్థవంతమైన చర్చ నిర్వహిద్దాం. చంద్రశేఖర్‌రావు మీరు అసెంబ్లీకి రండి. కేసీఆర్ ఆరోగ్యం బావుండాలి. ఆయన ప్రజాజీవితంలో ఉండాలి. కేసీఆర్ ప్రజలకు ఉపయోగపడాలని నేను అంటున్నాను. ఎర్రవల్లికి మంత్రుల బృందాన్ని పంపిస్తాను. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చ పెడదాం. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. కాదు కూడదని అంటే నేను కూడా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వస్తానని తెలిపారు.

తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయని, తెలంగాణకు వచ్చిన వెంటనే నీటిని ఒడిసి పట్టుకోవాల్సి ఉందని అన్నారు. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు దొరుకుతాయని, తెలంగాణకు వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారని ఆరోపించారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఒడిసి



పట్టుకునేలా ఏపీ చేస్తోందని, తెలంగాణలోకి కృష్ణా జలాలు ప్రవేశించిన వెంబడే ఒడిసి పట్టాల్సి ఉందని, వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉందని తెలిపారు. ముందే ఒడిసి పడితే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు తరలించే అవకాశం లేకుండా ఉండేదని అన్నారు. జూరాల నుంచే నీళ్లు తెచ్చుకుంటే ఏపీ నీళ్లు కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదని, కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక రైతులకు మరణశాసనంగా మారాయని ఆరోపించారు. ప్రాజెక్టుల్లో తెలంగాణకు వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ వచ్చేదని, శ్రీశైలం, సాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తిలో వాటా వస్తే తక్కువ ధరకు వచ్చేదని, బారానా, ఆఠానాకు దొరకాల్సిన విద్యుత్‌ను యూనిట్ రూ.10కి కొనే పరిస్థితి వచ్చిందన్నారు.

గతంలో పాలమూరు-రంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి తగ్గించారని, ఏపీ 10 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరును ఒక టీఎంసీకి తగ్గించారని, ఏడాదికి కి.మీ టన్నెల్ పూర్తి చేసి ఉంటే ఎస్‌ఎల్‌బీసీ పూర్తయ్యేదని తెలిపారు. గతంలో రూ.వెయ్యి కోట్ల ప్రాజెక్టు అంచనా రూ.3 వేల కోట్లకు పెరిగిందని, 3.64 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్‌ఎల్‌బీసీని పక్కనపెట్టారని, పాలమూరు-రంగారెడ్డి అంచనాలు పెంచినా పూర్తి చేయలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో జరిగిన ద్రోహం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ కేసీఆర్ చేశారని విమర్శించారు.

తెలంగాణ హక్కులు, జలాలను ఏపీకి తాకట్టు పెట్టారని, చేసిన తప్పులకు ప్రజలు శిక్షిస్తే మౌనంగా ఉండకుండా బజారుకు ఎక్కారని, ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని అన్నారు. ఎకరాకు రూ.93 వేలు ఖర్చు చేసిందని, కేసీఆర్ వచ్చాక 15 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారని, ఎకరాకు రూ.11 లక్షలు ఖర్చు చేశారని తెలిపారు. సీమాంధ్ర పాలకులు గతంలో చేసిన అన్యాయాలకు వంద రెట్లు ఎక్కువ ద్రోహం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. సీమాంధ్ర పాలకుల్ని ఒక కొరడాతో కొడితే.. కేసీఆర్‌ను వెయ్యి కొరడాలతో కొట్టాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శారదా నగర్ కాలనిలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణా పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో సంబంధిత అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సిసి రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఏప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ హయత్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కార్యదర్శి మధు సుధన్, కాలనీవాసులు నర్సింహా రావు తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేయాలి

**మహబూబాబాద్, విశాలభారతి:**
రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ఫీజు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు బకాయి విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండిచేయి చూపిస్తుందని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. గత 3 సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన రియంబర్స్మెంట్ ఫీజును, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, జీవన్, శేశు కుమార్, హెూమ్ జి, ఉదయ్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంజాపూర్ చెరువులను , నాలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇంజాపూర్ లోని చెరువులను , నాలాలను బుధవారం సాయంత్రం సందర్శించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలోని, ఇంజాపూర్ సమీపంలో ఉన్న చెరువులను, కుంటలను హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రాంరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఇంజాపూర్ లో నీటిలో తెలియాడుతున్న డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లను పరిశీలించి, ఆ తర్వాత ఇండ్లు నిర్మిస్తున్న ప్రాంతాలను గుర్తించారు. కాగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుంచి పెద్ద అంబర్ పేట్ వరకు ఆక్రమణకు గురైన 7.4 కి.మీ నాలా నెట్ వర్క్ ను డ్రోన్ ద్వారా గుర్తించి, మోడల్ కేసుగా తీసుకుని నాలా ఆక్రమణలను గురైన ప్రాంతాలను తొలగిస్తామని, అలాగే నాలాను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు..

# కవిత బ్రహ్మాస్త్రం

ఎమ్మెల్సీ కవిత వ్యూహాలు ప్రధాన పార్టీలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. కులగణన.. బీసీ రిజర్వే షన్లతో మైలేజ్ సాధించాలని భావించిన వారికి కవిత కార్యాచరణ సమస్యగా మారుతోంది. కేసీఆర్ కు రాసిన లేఖ బయటకు రావటంతో కవిత రాజకీయంగా చర్చల్లో నిలిచారు. ఇప్పుడు కవిత తాజా అస్త్రంతో అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను టార్గెట్ చేస్తున్నారు. ఈ నెల 17న కవిత రైల్ రోకో కు పిలుపు ఇచ్చారు. బీఆర్ఎస్ నుంచి మద్దతు కోరారు. ఇదే సమయంలో ఢిల్లీ వేదికగా కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా వైరల్ అవుతున్నాయి.

కవిత అస్త్రం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అస్త్రం సంధించారు. ఢిల్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల పైన గళం విప్పారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఓబీసీనని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోదీకి ఆ వర్గాలకు న్యాయంచేసే అవకాశం లభించిందని చెబుతూనే.. తన డిమాండ్ వినిపించారు. ఆమోదం పొంది 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17న నిర్వహించబోయే రైల్‌రోకోలో భాగంగా ఒక్క రైలునూ కదలనివ్వబోమని, డెక్కన్ నుంచి ఢిల్లీకి రైళ్లను రానిచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

కీలక మలుపు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డీ) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వేషన్ల అమలు చేయవచ్చని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జాగృతి పోటీలో ఉండదని, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే ఉంటారని కవిత స్పష్టం చేశారు. ఇప్పటికే కవిత రైల్ రోకో లో భాగస్వాములు కావలంటూ లేఖలు రాసారు. కవిత డిమాండ్‌కు బీసీ సంఘాల నుంచి మద్దతు లభిస్తోంది. తెలంగాణలో తాము చేపట్టిన బీసీ కుల గణన సాహసోపేత నిర్ణయంగా రేవంత్ ప్రభుత్వం ప్రతీ సందర్భంలో ప్రచారం చేసుకుంటోంది. ఈ సమయంలో కవిత బీసీ నినాదంతో చేపడుతున్న ఆందోళనలు ప్రభుత్వానికి సవాల్‌గా మారుతున్నాయి.

కవిత డిమాండ్‌తో రైల్ రోకో ఒక రోజు మాత్రమే ఉంటుందని.. ట్రైలర్ చూపించాలి కాబట్టి ఒక రోజుకే పరిమితం చేస్తున్నామని కవిత చెప్పుకొచ్చారు. రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే నిరవధిక రైల్ రోకో చేపడతామని కవిత హెచ్చరించారు. దేశంలోని అనేక ప్రాంతాలకు వెళ్లి ఓబీసీల గురించి మాట్లాడే రాహుల్ గాంధీ.. తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్ కల్పన పైన ఆదేశించాలని కవిత సూచించారు. తమిళనాడు మోడల్‌లో తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఇక, ఇప్పుడు కవిత సంధించిన బీసీ అస్త్రంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయబోతున్నాయనేది ఆసక్తికరంగా మారుతోంది.

– విశాలభారతి, స్టేట్ బ్యూరో

# విద్యార్థులకు సేవ చేస్తే ఆ సరస్వతీ చేసినట్లే

**మల్కాజిగిరి, విశాలభారతి:**
పేద విద్యార్థులకు వారికి అవసరమై వాటిని అందిస్తే ఆ సరస్వతీ దేవి సంతోష పడుతుందని అక్షర కౌముది సంస్థ నిర్వాహకులు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల పోటీల్లో బాగా రాణించాలంటే లక్ష్య సాధన తో నిరంతరం కృషి చేయాలని అక్షర కౌముది సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ అన్నారు. బుధవారం అక్షర కౌముది సేవా సంస్థ దాతల సహకారంతో నేరేడ్మెట్ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో అక్షర కౌముది సంస్థ ఎప్పుడు ముందుంటుందని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థుల భవితను నిర్దేశించే శక్తి కేంద్రాలు పాఠశాలలని అన్నారు. అక్షర కౌముది సంస్థ గత ఆరు సంవత్సరాలుగా సాహిత్య, సామాజిక సాంస్కృతిక రంగాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందచేశామన్నారు. పాఠశాలలో 1 నుంచి 5 వ తరగతి చదువుతున్న 250 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ దాతల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి ప్రభుత్వం పరంగా కొన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ ఇంకా మెరుగైన విద్యాను అందించాలనే ఉద్దేశంతో అక్షర కౌముది సంస్థ వంటి అనేక స్వచ్ఛంద సంస్థలు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికతీసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం హర్ష దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర కౌముది సంస్థ గౌరవాధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు, సంస్థ ప్రచార కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

## మోడీ అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

**తిరుమలగిరి, విశాలభారతి:**
దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె లో భాగంగా ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో కార్మికుల ప్రజాసంఘాల ప్రదర్శన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేసి కార్పొరేట్లకు యాజమాన్లకు లాభాలు తెచ్చిపెట్టే విధానాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు26 వేల రూపాయలు నిర్ణయించాలని, రైతులపై భారాలు మోపే నూతన ఎరువుల విధానం, విద్యుత్ బిల్లులను,ఆహార భద్రత చట్టం తీసుకొచ్చి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని,వ్యవసాయ కార్మికుల వలసలను నిరోధించే ఉపాధ్యాయుని పథకాన్ని కి నిధులు పెంచి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య,కడారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, చిత్తలూరు సోమయ్య అబ్రహం, పానుగంటి శ్రీను,మున్సిపల్ కార్మిక నాయకులు కందుకూరు సుధాకర్, నిర్మల,ఎల్లమ్మ ,పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు పోలెబోయిన కిరణ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, భిక్షం తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నేత బండారి రాములు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు తన మానవత్వాన్ని మరో మారు చాటుకున్నాడు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పెద్దమడూర్ గ్రామానికి చెందిన కర్రె యాకయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బండారి రాములు బుధవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కర్రె ఉప్పలయ్య దండబోయిన కుమార్ ఆకవరం కృష్ణారెడ్డి చంద్రగిరి సంపత్ జోగు మహేందర్ కర్రె కిష్టయ్య కర్రె నర్సయ్య బబ్బూరి రాజు పోచంపల్లి కొండయ్య కర్రీ లింగయ్య బీరయ్య బండ యాదగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు కల్లోలం.. 6 మంది మృతి?

(మొదటి పేజీ తరువాయి)
అధికారులు సూచించారు.

ప్రమాదంలో ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాలకు తక్షణ పరిహారం ప్రకటించారు. ఒక్కొక్కరికి తక్షణ సహాయం కింద రూ. 15 లక్షల చెక్కులను అధికారులు పంపిణీ చేశారు. 8 మంది ఆచూకి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే చెబుతామన్న, అప్పటి వరకు బాధిత కుటుంబాలు స్వస్థలాలకు వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

పాశమైలారం సిగాచి పరిశ్రమలో జూన్ 30న భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 44 మృతదేహాలు గుర్తించిన సంగతి తెలిసిందే. మృతిచెందిన ఒక్కొక్కరికి కంపెనీ యాజమాన్యం రూ. కోటి పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.10 లక్షల సాయం చేస్తామని చెప్పింది. ఈ ప్రమాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం సభ్యులు కూడా ఘటనా స్థలాన్ని జూలై 8న పరిశీలించారు.

ఫ్యాక్టరీలో రెస్క్యూ చర్యలు ముగిసి తిరిగి యథాస్థితికి రావడానికి కనీసం మూడు నెలల సమయం అయినా పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతానికి కంపెనీలో పనిచేసే ఉద్యోగులను వారి వారి స్వస్థలాలకు వెళ్లాలని మేనేజ్‌మెంట్‌తో పాటు సంగారెడ్డి జిల్లా అడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్ కూడా తెలిపారు. కనిపించని ఆ ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులు కూడా వెళ్లిపోవాలని అధికారులు సూచించారు.

ఇద్దరూ హాస్పిటల్‌కి వెళ్లకుండా ఇంట్లోనే మృతి చెందారు. బొజ్జయ్య మృతదేహాన్ని వనపర్తి పంపారు. నారాయణమ్మ అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈమె కల్లు తాగి చనిపోయింది అని వాళ్ళ అల్లుడు ఆరోపించారు.

కాగా.. హైదర్‌నగర్, కూకట్‌పల్లి, నడిగడ్డతండా, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాలకు చెందిన 15 మంది ఆదివారం ఉదయం కల్లు తాగారు. ఆ రోజు బాగున్నా.. సోమవారం ఉదయం నుంచి క్రమంగా బీపీ పడిపోవడం, కొందరు స్పృహ కోల్పోవడం, తీవ్ర విరేచనాలు, వాంతులు, అచేతనంగా మారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వీరిని హైదర్‌గూడ రాందేవ్‌రావ్ ఆసుపత్రిలో చేర్చారు. బాధితులకు ఆదివారం నుంచి మూత్రం రావడం లేదు. ఈ ప్రభావం కిడ్నీలపై పడి.. క్రియాటినైన్ స్థాయిలు పెరుగుతున్నాయి. వారికి అత్యుత్తమ వైద్యంతోపాటు డయాలసిస్ చేసేందుకు నిమ్స్‌కు తరలించారు.

విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే ఆసుపత్రికి చేసుకుని వైద్యులను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. అస్వస్థతకు కారణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కల్తీ కల్లు విషయంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కల్తీ కల్లు తాగి ఆసుపత్రి పాలైన వారిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పరామర్శించారు. అక్కడే ఉన్న వైద్యులను, పోలీసులు, ఎక్సైజ్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్తీ కల్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చాలాకాలంగా కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## భారత్ బంద్.. సింగరేణికి రూ.కోట్ల నష్టం

మరోవైపు, భారత్ బంద్‌తో పలు రాష్ట్రాల్లో ప్రజా రవాణా స్తంభించింది. రాజధాని ఢిల్లీలో డిటీసీ బస్సులు, మెట్రోపై ప్రభావం లేనప్పటికీ, ప్రైవేట్ రవాణా నిలిచిపోయింది. మహారాష్ట్రలో బంద్ కారణంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. తమిళనాడులో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు బంద్‌కు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. కేరళ, పశ్చిమబెంగాల్, ఒడిశాలో బంద్‌కు భారీ స్పందన వచ్చింది. స్కూళ్లు, కళాశాలలు మూతపడ్డాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ బస్సులపై ప్రభావం తక్కువగా ఉన్నా, కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి.

"ఈ బంద్ ద్వారా మేము కార్మికుల హక్కుల మీద ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన తెలుపుతున్నాం. ప్రభుత్వంతో చర్చలకు మేము సిద్ధంగా ఉన్నా, ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిబంధనలు తీసుకురావడాన్ని మేము సహించలేం" అని ఏఐటీయూసీ నేత ఉమేశ్ అన్నారు. కాగా, పలు రాష్ట్రాల్లో నిరసనలు అడ్డుకోడానికి భారీ పోలీస్ బలగాలను మోహరించారు. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేశారు. పలు రాష్ట్రాల్లో బస్సులను హెల్మెట్లు పెట్టుకుని డ్రైవర్లు నడిపిన దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బెంగాల్‌లో బంద్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఎక్కడిక్కడ దుకాణాలు, మాల్స్ మూతబడ్డాయి. రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. వాహనాలను అడ్డుకోడానికి ప్రయత్నించిన నిరసనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సిన వరకు పరిస్థితి వెళ్లింది.

## ఛాయ్, కాఫీలు బంద్ చేయండి

**మల్కాజిగిరి, విశాలభారతి:**
తక్కవ తినకండి, అలాగని ఎక్కువగా కూడా తినకండి.. అలా చేస్తే మీరు ఎక్కడికి వెళ్లనవసరం లేదు.. అందరూ సరైన, ఆరోగ్యకరమైన పోషకాలు సమపాలులో తీసుకుంటే ఎటువంటి అనారోగ్య సమస్యలు దరి చేరవని డాక్టర్లు అంటున్నారు. సరైన ఆహర పోషకాలు సమయానుకూలంగా తీసుకోవడం వల్ల రక్త హీనత సమస్య ఉండదని డాక్టర్ కరుణకుమార్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి, మిర్జాలగూడలోని ఎస్.టి ఆన్స్ ఉమెన్స్ డిగ్రి కాలేజీలో రక్త హీనత సమస్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి డాక్టర్ కరుణకుమార్ హాజరై స్టూడెంట్స్తో మాట్లాడుతూ మీకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రావద్దొంటే ముందుగా ఛాయ్, కాఫీలు బంద్ చేయాలన్నారు. చదువుకునేవారు, ఉద్యోగాలు చేసే మహిళలు అందరూ ప్రతి రోజు తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడంతో, వ్యాయమం, సరైన సమయంలో తీసుకోవాల్సిన ఫుడ్ ని తీసుకోవడం వల్ల సమస్యను తమ ధరికి రాకుండా దూరం చేయవచ్చన్నారు.

## 8 మంది కాలి బూడిదయ్యారు

(మొదటి పేజీ తరువాయి)
అధికారులు సూచించారు. ప్రమాదంలో ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాలకు తక్షణ పరిహారం ప్రకటించారు. ఒక్కొక్కరికి తక్షణ సహాయం కింద రూ. 15 లక్షల చెక్కులను అధికారులు పంపిణీ చేశారు. 8 మంది ఆచూకి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే చెబుతామన్న, అప్పటి వరకు బాధిత కుటుంబాలు స్వస్థలాలకు వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు. పాశమైలారం సిగాచి పరిశ్రమలో జూన్ 30న భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 44 మృతదేహాలు గుర్తించిన సంగతి తెలిసిందే. మృతిచెందిన ఒక్కొక్కరికి కంపెనీ యాజమాన్యం రూ. కోటి పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.10 లక్షల సాయం చేస్తామని చెప్పింది. ఈ ప్రమాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం సభ్యులు కూడా ఘటనా స్థలాన్ని జూలై 8న పరిశీలించారు. ఫ్యాక్టరీలో రెస్క్యూ చర్యలు ముగిసి తిరిగి యథాస్థితికి రావడానికి కనీసం మూడు నెలల సమయం అయినా పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతానికి కంపెనీలో పనిచేసే ఉద్యోగులను వారి వారి స్వస్థలాలకు వెళ్లాలని మేనేజ్‌మెంట్‌తో పాటు సంగారెడ్డి జిల్లా అడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్ కూడా తెలిపారు. కనిపించని ఆ ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులు కూడా వెళ్లిపోవాలని అధికారులు సూచించారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
10.07.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com


# భర్తను చంపిన భార్య

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓ మహిళ తన భర్తను చంపేసింది. ప్రతిరోజు మద్యం తాగి వేధిస్తున్నాడని హత్య చేసిన సంఘటన మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టేపల్లిలో బుధవారం జరిగింది. ఇన్స్పెక్టర్ నరేందర్ కథనం ప్రకారం.. వట్టేపల్లి ప్రాంతానికి చెందిన షేక్ మహమ్మద్, షేక్ ఫరీదా దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మహ్మద్ ప్రతిరోజు మద్యం తాగి భార్యను వేధించసాగాడు. విసిగిపోయిన ఫరీదా బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఇంటిముందు నిద్రిస్తున్న తన భర్తను రాయితో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై చనిపోయాడు. సమాచారం అందుకున్న ఇన్స్పెక్టర్ నరేందర్ క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మొక్కల పెంపకానికి రైతులు ముందుకు రావాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
విరివిగా మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు రైతులు ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ బుధవారం తెలిపారు. వనమోత్సవం కార్యక్రమంలో బాగంగా పనికి ఆహారం పథకం ద్వారా రైతుల తమ పొలాల్లో మొక్కలు నాటుకునేందుకు మొక్కల కోసం టెక్నికల్ అసిస్టెంట్లను సంప్రదించాలని రవినాథ్ తెలిపారు. జాబ్ కార్డు కలిగి ఉన్న వారందరికీ మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు తీయిస్తారని చెప్పారు. జాబ్ కార్డు లేని వారందరికీ ఉచితంగా మొక్కలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొక్కల కోసమై టెక్నికల్ అసిస్టెంట్లను సంప్రదించాలని కోరారు. కుర్మిద్ద, గడ్డమల్లయ్యాగూడ, తమలోనిగూడ, తక్కలపల్లి, నందివనపర్తి, నజ్దిక్ సింగారం రైతులు టీఏ మాణిక్యంను (9281487182), మంతంగౌడ్, నల్లవెళ్ళి, మొండిగౌరెల్లి, యాచారం రైతులు టిఏ రాజును (9281487179), మేడిపల్లి, తాటిపర్తి, నానక్ నగర్, ధర్మన్నగూడ, తులేకుర్ద్, తక్కలపల్లితండా రైతులు టిఏ లక్ష్మణ్ ను (9281487049), గునగల్, అయ్యవారిగూడ, మాల్, మల్కీజుగూడ, చింత పట్ల, కొత్త పల్లి రైతులు టిఏ కృష్ణమూర్తిని (9281487178) సంప్రదించాలని సూచించారు. రైతులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వృద్ధులకు హ్యాండ్ స్టాండ్‌లు అందజేసిన రాగుల రమేష్

**కీసర, విశాలభారతి:**
బుధవారం కీసరకు సంబంధించిన లూర్దు మత దివ్య కరీనా అనాథ వృద్ధాశ్రమంలో వికలాంగులకు 20 హ్యాండ్ స్టాండ్లు పంపిణీ చేసిన కీసర గుట్ట మాజీ ట్రస్టు బోర్డు సభ్యుడు రాగుల రమేష్. ఈ సంధర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తన వంతుగా ఎప్పుడూ ఏదో ఒకటి సహాయం చేస్తూనే ఉంటాను అని తెలిపారు. మన పుట్టిన రోజు, పెళ్లి రోజు, అలాగే పిల్లల పుట్టిన రోజు సందర్భాల్లో వృద్ధాశ్రమంలో ఏదో విధంగా సహాయం చేస్తే బాగుంటుంది అని అన్నారు. అనంతరం వారితో కాసేపు ఉండి వారి యోగా క్షేమాలు అడిగితెలుసుకున్నారు విడతల వారిగా ఈ ఆశ్రమానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర టి ఆర్ ఎస్ నాయకులు తుడం ఆగమయ్య, కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు, అర్ సి ఎం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
కోహెడ గ్రామంలో వృద్ధురాలి మెడలో గొలుసు దొంగలించిన గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కోహెడ గ్రామంలో మంగళవారం సాయంత్రం పసుల నర్సమ్మ (65) అనే వృద్ధురాలు స్వగృహ కాలనీ, కోహెడలోని తన మూడవ కుమారుడు శ్రీశైలం ఇంటి నుండి సమీపంలోని ఉన్నటువంటి రెండవ కుమారుడు యాదగిరి ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా ఈ ఘటన జరిగింది అని తెలిపారు, ఈ క్రమంలో బైక్ పై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తనను అడ్డగించి ఇబ్రహీంపట్నం కు ఎలా వెళ్లాలి అని అడుగుతుండగా వృద్ధురాలు దారి చెబుతున్న క్రమంలో ఆమె మెడలో ఉన్నటువంటి 1.5 బరువు గల బంగారు గుండ్ల తాడు గొలుసును లాక్కొని నిందితులు అక్కడి నుండి వేగంగా పరారయ్యారు, అని వృద్ధురాలు బిగ్గరగా కేకలు వేసినప్పటికీ ఆ సమయంలో పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి సహాయం అందలేదని సమాచారం అందుకున్న ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్, ఎస్సై వెంకట్ రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించి వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# జీతంతో పాటు ఓటీ ఎందుకు ఇవ్వరు..?

**మల్కాజిగిరి, విశాలభారతి:**
కార్మికులకు జీతాలు పెంచి, ఓవర్ టైం చేసినందుకు కూడా డబ్బులు ఇస్తామంటే ఎవరు పనులు చేయరని ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు. తమ కోసం, తమ కుటుంబ సభ్యుల కోసం అహర్నిషలు కృషి చేసే కార్మికులకు వారి కష్టానికి సరైనా జీతాలు ఇవ్వకపోతే ఎందుకీ ప్రభుత్వాలని ప్రశ్నిస్తున్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోది పదకొండు ఏండ్లవుతున్నా ఎటువంటి వాగ్దానాన్ని పూర్తి చేయలేదని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చేయకుండా, ఇప్పుడు కార్మికులకు జీతాలు పెంచకుండా 8 గంటల పని సమయాన్ని 10 గంటలు చేయడం విడ్డూరమని మల్కాజిగిరి మండల సీపీఎం సీనియర్ నాయకులు కృపా సాగర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మల్కాజిగిరి చౌరస్తాలో ఉద్యోగ సంఘాలు, యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ దేశ ప్రధాని తన పదకొండ్ల అధికారంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని పూర్తి చేయలేదన్నారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచుతామని పెంచకుంటా నిర్లక్ష్యం వహిస్తూ నేడు పని దినాలు పెంచడం దారుణమన్నారు. సామాన్య ప్రజలు వాడే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి వారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా దేశ ప్రజల అభ్యున్నతి కోసం చేసిన వాగ్దానాల్ని నెరవేర్చి, పేదల పక్షన నిలబడి వారి ఆధక బాధలను తీర్చే విధంగా కృషి చేయాలని, లేని పక్షంలో నిరసనలు ప్రతి ఒక్క కార్మిక సంఘాలన్నీ ఏకమై పోరడతామని హెచ్చరించారు. ఈ సమ్మెలో నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శ్రీ దుర్గ నగర్ కాలనీలో జరుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో మిగిలి ఉన్న వీధుల్లో కూడా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ కి విజ్ఞప్తి చైయడంతో వారు స్పందించి దశలవారీగా ప్రతిష్టమైన ప్రణాళికతో శ్రీ దుర్గా నగర్ కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గ నగర్ కాలనీ అధ్యక్షులు బీరప్ప యాదవ్, రవి గౌడ్, సత్యనారాయణ , పుష్పలత , సావిత్రమ్మ , స్వాతి, మంగులత, కె శ్రీనివాస్, శ్రీకాంత రెడ్డి జలమండలి సూపర్వైజర్ బాలు తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ బీమా చెక్కు అందజేత

**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండల పరిధిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు కౌల్ పూర్ గ్రామానికి చెందిన గాదారి కమల మూడు సంవత్సరాల క్రితం ఏఐపి పాలసీ తీసుకొని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ. 7,95,000 నామిని అయినటువంటి భర్త గాదారి మొగులయ్య కు ఏ ఎస్ ఐ రియాజ్, నాయకులు గబ్బర్ సింగ్ అందజేశారు. కార్యక్రమంలో డీజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఉండాలి అని భీమ యొక్క ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డీఎం నగేష్ ,బ్రాంచ్ మేనేజర్ అనిల్ గౌడ్ సంజీవ్, ఎంప్లాయిస్ సుధాకర్, అర్జున్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ మోహన్, చిన్నారెడ్డి, రాజశేఖర్, కళ్యాణ్ మరియు సేల్స్ ఆఫీసర్లు వినోద్, ఇస్సపల్లి గంగాధర్, మొగులయ్య, ప్రసాద్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కార్మిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు**

**కీసర, విశాలభారతి:**
బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ ఆఫీసు నుండి దుబాయ్ బిల్డింగ్ వరకు సార్వత్రిక సమ్మె భాగంలో భారీ కార్మిక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి వినోద్, కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు ముక్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు నర్సింగ్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282ను వెంటనే ఉపసంహరించుకోనీ చట్టాలు సక్రమంగా అమలు చేయాలి అని అన్నారు. అలాగే కార్మిక హక్కులను కాపాడాలి కార్మికుల కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి అని కోరారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మనెంట్ ఉద్యోగాలు చేయాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద మాట్లాడుతూ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్మికులు పోరాటం చేసే సాధించుకున్న హక్కులను నేటి పాలకులు హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సిపిఎం పార్టీ నాయకులు శివన్నారాయణ, బాలు మరియు దమ్మైగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడ్ల రాములు, సిహెచ్. కృష్ణ ,కే. రవి, డి.కృష్ణ ,వి. మల్లేష్, హెచ్. బాలమ్మ, ఈ. బాలేష్, ఎం. లింగమని, ఏం. కిష్టమ్మ, ఎం. రాములమ్మ, జి. లక్ష్మి, జి. వెంకటేశ్, బి. వెంకటేష్, కే. రాజు, బి. సాయికుమార్, యం. బాబు, రాజేశ్వరి, ఏన్. శారద. కే. అశ్విని, ఈ. దేవేందర్, సిహెచ్. మహేష్, ఏ. భారతి, కే. సుధాకర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులతోపాటు 120 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థికంగా ఉపశమనం

**ఎల్బీనగర్, విశాలభారతి:**
సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ ని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తో కలిసి లబ్ధిదారులకు మధు యాష్కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హయత్ నగర్ కు చెందిన బండారి లలిత రూ. 30,000, నాగోల్ కు చెందిన కె .సుధాకర్ రూ. 60,000 , బి.యన్.రెడ్డి నగర్ కు చెందిన వి. ఈశ్వరి రూ. 47,500, చంపాపేటకు చెందిన బి. సుశ్రేయ 50,000 , చింతలకుంట చెందిన కోడి లక్ష్మీనారాయణ రూ. 60,000, హయత్ నగర్ కు చెందిన గోపగాని వెంకటయ్య రూ. 60000, హయత్ నగర్ కు చెందిన వినుకొండ మధుకర్ చారి రూ. 60,000, ఎల్బీనగర్ ఉప్పల ఉమామహేశ్వరి రూ. 60,000, కొత్తపేట దోసపాటి వీరేందర్ రూ. 60,000, దిండు మణికృష్ణ గౌడ్ రూ. 38,500, పెరుమాండ్ల వర్ధన్ రూ. 44,500 లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.



## శంషాబాద్ కిడ్నాప్ కేసు సుఖాంతం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
నిన్న జరిగిన చిన్న పాప కీర్తన కిడ్నాప్ చేసిన కేసును పోలీసులు చేదించారు. అన్నరంగపురం రజిని అనే మహిళ రాలగూడలో కూలి పనులు జీవనం సాగిస్తుంది. ఆమెకు ఇప్పటివరకు పిల్లలు కానందువలన ఆమె కళ్ళు కాంపౌండ్ లో ఒక ఆరేండ్ల బాలిక కీర్తనను కిడ్నాప్ చేసుకొని వికారాబాద్ కు తీసుకొని వెళ్ళింది. 24 గంటలలో పోలీసులు కేసును చేదించి వికారాబాద్ లోని పాపని అదుపులో తీసుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన శంషాబాద్ ఆర్.జి ఐ పోలీసులు. మిస్సింగ్ అయిన కీర్తన మహబూబ్ జిల్లా చెందిన మిడ్జిల్ గ్రామం పని పోలీస్‌కి తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పి.రామదాసు గౌడ్



**కూకట్ పల్లి, విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి.రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.

# రవాణా శాఖలో సమూల మార్పులు తీసుకొచ్చాం

- సాంకేతికతను వినియోగించుకుని ఏఎంవిఐ లు పనిచేయాలి
- ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్లోని రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 96 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు బుధవారం పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ రవాణా శాఖ మొత్తం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు.



హైదరాబాద్ మహానగరంలో పొల్యూషన్ రోజుకు పెరుగుతోందని, దాని నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆర్టీసీలో ఇటీవల సిఎన్జి బస్సులను తీసుకొచ్చామన్నారు. ఎలక్ట్రికల్ బస్సులను కూడా ప్రవేశపెడతామని తెలియజేశారు. ఎలక్ట్రికల్ చార్జింగ్ పాయింట్ల నిర్వహణకు టెండర్లు కూడా ఇటీవల పిలిచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రధానంగా కృషి చేస్తున్నామన్నారు. స్కూల్ బస్సులో ఫిట్నెస్ లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రవాణా శాఖలో ఎప్పటికప్పుడు నియామకాలను భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ఉప్పల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి పలువురు చేరిక

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.
నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్ కుమార్, గౌరీ, రంగారెడ్డి జిల్లా ఎస్టి సెల్ ప్రెసిడెంట్ ప్రమీల, దీపక్, రమ్య కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఉప్పల శ్రీనివాస్ గుప్త కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. – ఎల్బీనగర్, విశాలభారతి



